క్లుప్తంగా

దద్దాల నామినేషన్‌కు తరలిరండి

వెలిగండ్ల: వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థిగా దద్దాల నారాయణయాదవ్ ఈ నెల 25న నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలి రావాలని పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం తెలిపారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, అనుబంధ సంఘ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజానీకానికి మంత్రి సురేష్ కృతజ్ఞతలు

సింగరాయకొండ (మర్రిపూడి): కొండపి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలివచ్చి జన సునామీని సృష్టించిన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్సీ పోతుల సునీత, డిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్ టీజేఆర్ సుధాకర్‌బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మే 13 జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించి జూన్ 4న విజయోత్సవ సభ జరిపేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. .

ఎంపీపీ మూడమంచుకు మాతృవియోగం

సీఎస్‌పురం(పామూరు): ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు మాతృమూర్తి మూడమంచు బాలమ్మ (90) మంగళవారం మండలంలోని చెన్నపునాయునిపల్లెలో మృతిచెందింది. ఈసందర్భంగా ఆమె స్వగృహానికి వెళ్లిన వైఎస్సాఆర్‌సీపీ కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ సతీమణి దద్దాల మంజుభార్గవి, సీఎస్‌పురం జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, ముత్యాల భారతీనారాయణరెడ్డి, పార్టీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, టీయూసీ నాయకులు మేకల బాలుయాదవ్ తదితరులు నివాళులర్పించారు.

36 మద్యం బాటిళ్ల స్వాధీనం

పామూరు: పామూరులో అక్రమంగా మద్యం తరలిస్తున్న ముగ్గురు వ్యక్తును అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 36 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఎం సైదుబాబు తెలిపారు.

జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం


పచ్చవ గ్రామంలో మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

జరుగుమల్లి: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మండలంలోని పచ్చవ, నందనవనం గ్రామాల్లో మంగళవారం వైఎస్సార్ సీపీ నాయకులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్నారు. జగనన్న ప్రభుత్వంలో కుల, మత, ప్రాంత పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. ఐదు సంవత్సరాల్లో 130 సార్లు బటన్ నొక్కి నగదును లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారన్నారు. ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని మంత్రి సురేష్ అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రతిపాదించిన ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. జగనన్న గెలిపించుకుంటే మీ బిడ్డల భవిష్యత్తు బాగుంటుందన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి వలంటీర్ల ద్వారా కుల, మత పార్టీలకతీతంగా పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఇవే పథకాలు కొనసాగాలంటే తిరిగి జగనన్న ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. సీనియరు నాయకులు పిన్నిక శ్రీనివాసరావు, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బత్తిన మనోహరు, మండల జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, తానికొండ బ్రహ్మయ్య, తానికొండ కోటేశ్వరరావు, పచ్చవ సర్పంచ్ కొండాబత్తిన కృష్ణయ్య, సర్పంచులు కొత్తపాలెం సర్పంచి బొట్లగుంట మాల్యాద్రి, పైడిపాడు సర్పంచి నాగినేని భాస్కర్, నాయకులు గాలి శ్రీనివాసరావు, జరుగుమల్లి సర్పంచి కసుకుర్తి పున్నారావు, ఎస్సీ సెల్ కన్వీనర్ నూతలపాటి అశోక్ పలువురు మండలంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


రామచంద్రాపురం నాయకులతో మంత్రి సురేష్


పచ్చవ గ్రామస్తులతో మమేకం

అత్యధిక మెజారిటీ సాధించాలి

జరుగుమల్లి: ఐకమత్యంగా పని చేసి గ్రామంలో మంచి మెజారిటీ సాధించాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజక వర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మండలంలోని రామచంద్రాపురంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు పావులూరి నరసింహం నివాసంలో మంగళవారం సమావేశమయ్యారు. గ్రామంలో నాయకుల మధ్య పొరపచ్చాలు, విభేదాలు విడనాడాలని మెజారిటీ సాధించాలనే లక్ష్యంతో పని చేయాలని మంత్రి సురేష్ అన్నారు. పిన్నిక శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు బత్తిన మనోహరు, స్థానిక నాయకలు పావులూరి రామారావు, పావులూరి పాపయ్య, గొల్లపూడి రామకోటయ్య, బెజవాడ లక్ష్మీ నారాయణ,కూచిపూడి సాల్మన్, నేలపాటి కొండయ్య, పావులూరివెంకటేశ్వర్లు,బీరంవెంకటేశ్వరు,కాకుమాను వెంకటేశ్వరుల్ పాల్గొన్నారు.

నాగసాయి భౌతికకాయానికి నివాళి

పామూరు: మండలంలోని చిలంకూరుకు చెందిన ఎంపీటీసీ పిరికిటి సుబ్బరత్తమ్మ, వెంకటనారాయణల కుమారుడు పిరికిటి నాగసాయి సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, బూత్‌కమిటీ మండల అధ్యక్షుడు గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరాం శ్రీను, గంధం భాస్కర్, సూరిపోగు మాల్యాద్రిలు నాగసాయి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఎంపీటీసీ దంపతులను ఓదార్చారు.

పొగాకు అత్యధిక ధర రూ. 270

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో మంగళవారం జరిగిన వేలంలో పొగాకు అత్యధిక ధర రూ. 270 పలికింది. టంగుటూరు, జరుగుమల్లి, వావిలేటిపాడు గ్రామాలకి చెందిన రైతులు 923 బేళ్లను వేలాని తీసుకురాగా వాటిలో 822 కొనుగోలు జరగ్గా, 101 బేళ్లు తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ. 270 పలకగా, కనిష్ట ధర రూ. 220 పలకగా, సరాసరి రూ. 241. 22 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 35 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

ప్రతిభ చాటిన విద్యార్థినికి అభినందన

కనిగిరి రూరల్: స్థానిక చింతలపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించిన విద్యార్థులను మంగళవారం పాఠశాల హెచ్‌ఎం కేవీ రామశర్మ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను సన్మానించి స్వీట్లు పంచారు. పాఠశాలలో 56 మంది పరీక్షలు రాయగా 43 మంది ఉత్తీర్ణత సాధించారు. మోరం నాగశరణ్య 565 మార్కులు సాధించింది.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

మర్రిపూడి: విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంఈఓ ప్రసాద్ రెడ్డి మంగళవారం అన్నారు. మండలంలోని రావిళ్లవారిపాలెం లోకస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థుల అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కస్తూర్బా పాఠశాలకు చెందిన పి. మేరి, కె. అక్షరకు నగదును బహుమతి ఇచ్చారు. ప్రిన్సిపాల్ కె. సీహెచ్ సీతాబాయ్, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బొల్లినేని నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐదుగురు వలంటీర్లు రాజీనామా

పీసీపల్లి: మండల పరిధిలోని ముద్దపాడులో ఐదుగురు వలంటీర్లు మంగళవారం రాజీనామాలను ఎంపీడీఓ సుబ్బారావుకు అందజేశారు. రాజీనామా చేసిన వారిలో ముద్దా రవితేజ, బొలిశెట్టి కృష్ణవంశీ, అంద్ర నాగేంద్రబాబు, నెలకుర్తి మహేంద్రబాబు, ముద్దా సతీష్‌బాబు ఉన్నారు.

24 మంది వలంటీర్లు రాజీనామా

కనిగిరి రూరల్: పట్టణంలోని పలు సచివాలయాలకు చెందిన 24 మంది వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. మున్సిపాలిటీలోని 6వ సచివాలయంలో 17 మంది, 12వ సచివాలయంలో ఏడుగురు వలంటీర్లు రాజీనామా పత్రాలను సచివాలయాల్లో అడ్మిన్‌లకు అందజేశారు.

7 నామినేషన్లు దాఖలు


నామినేషన్ పత్రాలు అందజేస్తున్న దద్దాల మంజుల భార్గవి

కనిగిరి రూరల్: కనిగిరి నియోజకవర్గంలో మంగళవారం 7 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాలపర్తి జాన్ ఇర్విన్ తెలిపారు. వైఎస్సార్ సీపీ తరఫున కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ సతీమణి దద్దాల మంజు భార్గవి ఒక సెట్ నామినేషన్ వేశారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి ఉన్నారు. అలాగే టీడీపీ అభ్యర్థ ఉగ్ర ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తరఫున ఆయన తండ్రి నరసారెడ్డి మంగళవారం రెండో సెట్ నామినేషన్ వేశారు. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరఫున దమ్ము చిన వెంకటేశ్వర్లు, సమాజ్‌వాది పార్టీ తరఫున ఎస్కే నజీర్‌బాషా, స్వతంత్ర్య అభ్యర్థులుగా కసుమూరి కుర్షిద్, తాతపూడి శ్యామ్యూల్ వెల్‌ఫ్రెడ్, బొగినేని చెన్న కేశవులు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి


ముండ్లపాడు ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు


కట్టకిందపల్లెలో ప్రచారం చేస్తున్న నేతలు


ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ

పామూరు: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి అన్నారు. మండలంలోని పడమటి కట్టకిందపల్లె, కందులవారిపల్లె గ్రామాల్లో ఇంటింటికి వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ, ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, బూత్‌కమిటీ మండల అధ్యక్షుడు గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, జె.గోవిందయ్య, చప్పిడి అజయ్, శ్రీరాం శ్రీను, షేక్.పుల్లయ్య, అబ్దుల్, రంతుల్లా, ఖాజామొహిద్దీన్, మహబూబ్‌బాషా పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు బాధ్యతాయుతంగా పనిచేయాలని వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు లక్కిపోగు ప్రకాష్ అన్నారు. మండలంలోని ముండ్లపాడు, అరివేముల ఎస్సీకాలనీల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. లక్కిపోగు ప్రసాద్, అంగలకుర్తి ఇమ్మానియేలు, యడ్ల యాకోబు, మేక భక్తపాల్ పాల్గొన్నారు.

జగనన్నతోనే అన్ని వర్గాల సంక్షేమం

కనిగిరి రూరల్: మండలంలోని గురువాజీపేట పంచాయతీలో బుడ్డాయపల్లి, బొట్టికిర్లపాడు గ్రామాల్లో జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ రవి, సేవాదళ్ అధ్యక్షుడు శ్రీహరిరెడ్డి, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు చాగంటి రాజారెడ్డి, సంగటి మహేంద్రారెడ్డి, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, గంజి కుంట ఏసయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.2.58 లక్షల నగదు స్వాధీనం


చెక్‌పోస్ట్ వద్ద స్వాధీనం చేసుకున్న నగదు

పామూరు: మండలంలోని తిరగలదిన్నె చెక్‌పోస్టు వద్ద రూ.2.58 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఎస్‌టీ టీం సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వాహనాలు తనిఖీ చేస్తుండగా చాకలికొండ నుంచి పామూరుకు వస్తున్న మినీ లారీలో డ్రైవర్ తిమోతి నగదు తీసుకువస్తున్నాడు. నగదుకు సంబంధించి ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేశారు. నగదును ట్రెజరీలో జమ చేస్తామని టీం సభ్యులు తహసీల్దార్ షేక్ షాకీర్‌పాషా, ఎస్సై ఎం సైదుబాబు, రత్నకుమార్ తెలిపారు.